క్లుప్తంగా

ఇంటింటి సర్వేపై సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీఓ, తహసీల్దార్

కల్లూరురూరల్: సమగ్ర ఇంటింటి సర్వేకు సంబంధించి ఆన్‌లైన్ వివరాలను ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని అందుకు సూపర్‌వైజర్లు కృషి చేయాలని ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, తహసీల్దార్ పులి సాంబశివుడు కోరారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. కల్లూరు మండలంలో ఇప్పటి వరకు 90శాతం సర్వే పూర్తి అయ్యిందని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు కొండబోలు సురేష్ కుమార్ ఎల్ఎల్ఎం ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్వెల జ్యోతిర్మయి అనూషలకు ఖర్చుల నిమిత్తం వితరణ చేసిన రూ.10 వేల నగదును మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవీ సూర్యప్రకాష్‌రావు, పెనుగొండ ఉపేంద్రరావు, మల్లేశ్వరరావు, రామడుగు శ్రీనివాసాచారీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

బోనకల్: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న వివిధ బిల్లులకు సంబంధించిన నగదును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆసంఘం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ప్రీతం, రామకృష్ణలు, నాయకులు సద్దాబాబు, కోటయ్య, సౌభాగ్యలక్ష్మీ, రంగారావు, నరసింహారావు, రమేష్, చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అనారోగ్య బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఎంపీ రామసహాయం రాంరెడ్డి చొరవతో అనబోతు వీరబాబు, మందా రుక్మిణీ, బెజవాడ నాగమణీ, బుంగా నాగమణీలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరీదు బరకయ్య, బుంగా రాములు, కందుల పాపారావు, తోటకూర వెంకటేశ్వరావు, కందుల సత్యం, మలాది లింగయ్య పాల్గొన్నారు.


పాదయాత్రను జయప్రదం చేయాలి

వైరా: ఈ నెల 27వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా టీయూఎఫ్ అధ్యక్షుడు పసుపులేటి వాసరయ్య అధ్యక్షతన కరీంనగర్ నుంచి వేములవాడ వరకు ఉద్యమకారులు నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని వైరాలోని తెలంగాణ ఉద్యమకారులు కోరారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీచౌక్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఉద్యమకారుల గ్రామ కమిటీలతో పాటు నియోజకర్గల వారీగా కమిటీలను ఎన్నుకుంటామని వారు తెలిపారు. కన్నెగంటి హుస్సేన్, దొంతు నర్సింహరావు, భూక్యా వెంకన్న, కన్నెగంటి వెంకటేశ్వరరావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా పార్కులో నిర్వహించే సభను..

తల్లాడ: ఈ నెల 26న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో జరిగే దివ్యాంగుల, ఆసరా చేయూత పెన్షన్ దారుల మహా ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎక్కిరాల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. తల్లాడలో ఎంఆర్‌పీఎస్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఈ నెల 27 ఎంఎస్ఎఫ్ ఖమ్మం జిల్లాస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా, సదస్సులను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా 'గాదె'



చెన్నకేశవరావు

సత్తుపల్లిటౌన్: కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాదె చెన్నకేశవరావు నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాదరావు ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చెన్నకేశవరావుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తనను నియమించిన డీసీసీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, ఎమ్మెల్యే రాగమయి, దయానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధికి నోచుకోని ఆలయం


- జాతీయ రహదారికి సమీపంలోనే ఉన్న శ్రీలక్ష్మీ నర్సింహస్వామి క్షేత్రం
- పర్యాటక కేంద్రంగా గుర్తించాలని భక్తులు వేడుకోలు



ముదిగొండ సమీపంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం



ఆలయానికి నిత్యం భక్తులు రద్దీ



ముదిగొండ: అదో పురాతన ఆలయం .. 1940వ సంవత్సరం కంటే ముందు నుంచే ఉన్న ఆ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ముదిగొండ మండలం, సువర్ణాపురం రెవెన్యూ పరిధిలోని ఈ ఆలయం నిత్యం పూజలందుకుంటుంది. ఎంతో పేరెన్నిక గన్న ఈ దేవాలయానికి నాలుగు తరాల నుంచి పురోహితులు ప్రతి రోజు 150 మెట్లు ఎక్కి నిత్యనైవేద్యాలతో అనాది నుంచి పూజలు నిర్వహిస్తున్నారు. పూర్వం నుంచి పేరు ప్రఖ్యాతలు గాంచిన ఈ దేవాలయానికి ఇప్పటికీ 40 ఎకరాల భూమి ఉంది. ఎండోమెంట్ ఆధీనంలో భూమిని ప్రతి ఏటా కౌలుకి ఇస్తుంటారు. అధికారులు దేవాలయంపై దేవాలయ ప్రాంగణంపై పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చాల్సిన అవసరం ఉంది. ముదిగొండ-న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న ఈ దేవాలయం పెద్ద గుట్టపై స్వయంభు వెలసి వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఖమ్మం జిల్లాలో ముదిగొండకు ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయంగా పేరుంది.

ఆహ్లాదకర వాతావరణంలో..

గుట్ట ప్రాంగణం పెద్ద పెద్ద రాళ్లు, చెట్లతో మంచి ఆహ్లాదకర వాతావరణంతో ఆలయం ఉండడంతో దేవాలయానికి వచ్చే భక్తులు ఈ ఆహ్లాదకర వాతావరణానికి పరవశించిపోతారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై నిలిచే శ్రీలక్ష్మీనరసింహస్వామిని కొలవని వారుండరు. ఎక్కడ నుంచో సుదూర ప్రాంతాల నుంచి వివిధ వాహనాలపై తమ మొక్కులు తీర్చుకునేందుకు ఈ దేవాలయానికి వస్తుంటారు. గుట్ట పక్క నుంచే నూతనంగా జాతీయ రహదారి కోదాడ-ఖమ్మం-కొరివి-దేవరపల్లి వరకు హైవే రోడ్డు నిర్మాణం జరగడంతో పాటు భక్తుల రద్దీ కూడా పెరిగింది. కావున ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని పూర్తి అభివృద్ధిలోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

50 ఏళ్లుగా పూజలు చేస్తున్నాం..



శ్రీలక్ష్మీనరసింహ క్షేత్రంలో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం నాలుగు తరాలుగా నిత్య పూజలందుకున్న ఈ దేవాలయానికి 150 మెట్లు పైకి ఎక్కి నిత్య దూపదీప నైవేద్యాలు సమర్పించి వస్తుంటాను. ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయం. కాకతీయల కాలం నాటి దేవాలయంగా మా చిన్ననాటి నుంచి చెప్పుకొస్తున్న దేవాలయం. భక్తుల రద్దీ కూడా పెరిగింది. ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి పరిచి, స్కేల్ ఇవ్వాలి.

– రొంపిచర్ల లక్ష్మీనరసింహచార్యులు, దేవస్థాన ప్రధాన అర్చకుడు, ముదిగొండ

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అలనాటి గురువులతో పూర్వ విద్యార్థులు

మధిర: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1996–98లో ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. కళాశాలలో 26ఏళ్ల తరువాత కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకొని బాగోగులు తెలుసుకున్నారు. చదువు చెప్పిన అప్పటి గురువులు ప్రిన్సిపాల్ ప్రకాష్, సూర్యనారాయణ, రఘురామిరెడ్డి, రాధాకృష్ణ, కె. వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ నజీర్, బాలసాని కొండ, మురళి, రజిత , జయ, అబ్దుల్ ఖురేషి, వెంకటేశ్వర్లు, రాజు, రామకృష్ణ, అరుణ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై పెరుగుతున్న హింస

కొణిజర్ల: మహిళలపై హింస రోజురోజుకు పెరిగిపోతుందని ఐద్వా ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్న గోపతిలో నిర్వహించిన హింస వ్యతిరేక దినోత్సవంలో ఆమె మాట్లాడారు. సమాజంలో సగ భాగం అయిన మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా నాయకురాలు విజయ, మండల అధ్యక్ష కార్యదర్శులు సరోజ, తాతా పద్మ, కుమారి, మునెమ్మ, రాణి, అనిత, కనకరత్నం, స్వరూప, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కాలువపై వంతెన నిర్మించాలి



బేతుపల్లి కాలువను పరిశీలిస్తున్న సీపీఎం బృందం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గౌరిగూడెం, సిద్ధారం గ్రామాల మీదుగా బేతుపల్లి వరద కాలువపై బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యాన ఆయా గ్రామాల్లో సర్వే నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్ధారంలో నిర్మిణం ఆగిపోయిన కమ్యూనిటీహాల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యలగల కృష్ణ, రాములు, రాంబాబు, హుస్సేన్, నారాయణ వెంకటేష్, ఆదినారాయణ, వెంకట్రావ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

కారేపల్లి: విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పీడీఎస్‌యూ, పీఓడబ్ల్యూ జిల్లా నాయకుడు జి.మస్తాన్, వై.జానకి డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలోని ఎస్టీ గర్ల్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో నిర్వహించిన సెమినార్‌లో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11నెలలు గడుస్తున్నా, నేటి స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు విడుదల చేయలేదని, మెస్‌చార్జీలు పెంచామని ప్రకటించిన ప్రభుత్వం, ఇంకా వాటి అమలుకు మాత్రం నోచుకోలేదన్నారు.

దళితుల అభ్యున్నతి కోసం పోరాటం చేయాలి

సత్తుపల్లిరూరల్: దళితుల అభ్యున్నతి కోసం అందరు కలిసికట్టుగా పోరాటం చేయాలని దళిత సమైఖ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో దళిత సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడారు. అనంతరం సత్తుపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాంబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి చిన్ని, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మరాజు, యువజన విభాగం నాయకుడు బోస్, జాతీయ ఎస్సీ పరిరక్షణ విభాగం నాయకుడు పాల్గొన్నారు.

కార్మిక సంఘాలకు సీపీఐ అండగా ఉంటుంది

కల్లూరు: కార్మిక సంఘాలకు అండగా సీపీఐ ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. ఆదివారం కల్లూరులోని మార్కెట్ కమిటీ ఆవరణలో సీపీఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల సభ్యులు పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కార్యనిర్వాహకు అధ్యక్షులు శివరామకృష్ణ, బీకేఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, ఉపాధ్యక్షులు రాంబాబు, రామకృష్ణ, పిల్లా భాస్కర్, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి మల్లేష్, ఎండీఎం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పాగా సత్యవతి, స్వీపర్స్ యూనియన్ అధ్యక్షులు మలేఖ, ఆస్పత్రి కార్మిక యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొణిజర్ల: ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను పార్లమెంట్‌లో ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట చేపట్టు ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం కొణిజర్ల దొండపాటి భవన్‌లో నిర్వహించిన రైతు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు స్వర్ణ రమేష్, సోమయ్య, వెంకయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

వైరా: ఆధునిక సమాజంలో కులాల పేరుతో వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం సమాజానికి కులానికి మధ్య ప్రమాదకరమని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు తెలిపారు. వైరా రిజర్వాయర్ సమీపంలో ఆదివారం కుల భోజనాలు కాదు.. జన భోజనాలు అను నినాదంతో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో జన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించగా ఆ సంఘం అధ్యక్షుడు షేక్.పాషా, కార్యదర్శి గౌరవరపు జగదీష్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, అఖిలపక్ష నాయకులు రంగారావు, బాబు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, ప్రభాకర్‌రావు, గోపాలరావు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

పెనుబల్లి: సీపీఎం 13వ డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ, బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ నెల 26న సప్తపది ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సభను ప్రజలు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తిరుపతిరావు, సత్యం, చిరంజీవి, విశ్వనాథం, బాబు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు యడవల్లి మంగయ్యకు గాయాలైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి ఆవరణలో ఉన్న తాటి చెట్టును ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కేసు నమోదు

పెనుబల్లి: ట్రాక్టర్‌తో ద్విచక్రవాహనదారుడిని ఢీ కొట్టి గాయాలపాలు చేసిన ట్రాక్టర్ డ్రైవర్ పద్దం శివకృష్ణపై వీయంబంజర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 17న మండలంలోని పార్థసారధీపురం గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీను బైక్‌పై కార్తీక్‌తో వెళ్తుండగా.. వెనకనుంచి ధాన్యంలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ క్రమంలో వెనకున్న వక్తికి కాలు విరగ్గా అతనిని వైద్యచికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై బాధితుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చర్చి ఫాదర్‌కు సన్మానం



ఫాదర్‌ను సన్మానిస్తున్న సంఘస్తులు

వైరా: స్థానిక శాంతినగర్‌లోని హోలీట్రినిటీ చర్చి ఫాదర్ జ్వానెస్‌కు ఆదివారం చర్చి కమిటీ సభ్యులు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇటీవల ఖమ్మం డయాసిస్ ఛాన్సలర్‌గా ఎన్నికైన సందర్భంగా ఆయన్ని సంఘస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఫాదర్ జ్వానెస్ మాట్లాడుతూ దేవుని సేవలో నిస్వార్థంగా పని చేసే వారికి దేవుని కృపా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, జోజి, దాసు తదితరులున్నారు.

కల్లూరులో గాయత్రి హోమం

కల్లూరు: కల్లూరు పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాయత్రి మాత హోమం వేద పండితుల మంత్రోత్సవాలతో అత్యంత వైభవంగా జరిగింది. లోక కల్యాణం కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం గాయత్రి పరివార్ చేత 50మంది దంపతులతో గాయత్రి మాత హోమం నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రి పరివార్ సభ్యులు బాలకృష్ణ చౌదరి, నాగభూషణం, దాచేపల్లి వెంకయ్య, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కల్లూరు మండల గౌరవ అధ్యక్షులు సౌమిత్రి రామాచార్యులు, మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ, కార్యదర్శి మిట్టపల్లి జగదీష్, పెద్ద పుల్లారావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం

ఎర్రుపాలెం: మండలంలోని బగండ్లపాడు శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో ఆదివారం కార్తీక మాస సందర్భంగా పలువురు పుణ్యదంపతుల చేత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆలయ అర్చకులు కాశవఝుల నరసింహమూర్తి శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దమళ్ళ మోహన్ రావు,పలువురు భక్తులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ

కార్తీకమాసం సందర్భంగా పలు మండలాల్లోని మామిడి తోటల్లో ఆదివారం పలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కమ్మ సంఘం, రెడ్డి సంక్షేమ సంఘం, ఆర్య వైశ్య సంఘం, మున్నూరు కాపు సంఘం, గౌడ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వనసమారాధనలు నిర్వహించగా.. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయత్రం వరకు.. పిల్లల నుంచి పెద్దల వరకు ఆటపాటలతో సందడిగా గడిపారు. సామూహిక వనభోజనాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: రెడ్డి సంక్షేమ సంఘం వన సమారాధనలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి



సత్తుపల్లిటౌన్: ఆర్యవైశ్య వనసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి, దయానంద్



సత్తుపల్లి: కమ్మ వనసమారాధనలో భోజనం చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తల్లాడలో విశ్వబ్రాహ్మణుల సమారాధనలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



పెనుబల్లి: రజక సంఘం నాయకులను సన్మానిస్తున్న దృశ్యం



ఎర్రుపాలెం: జమలాపురంలో ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న మహిళలు



మధిర: సామినేని ఉదయభానును సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు



మధిర: కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఏన్కూరు: మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో..



కారేపల్లి: కుర్చీలాట ఆడుతున్న చిన్నారులు



చింతకాని: నాగులవంచలో.. నృత్యం చేస్తున్న శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు

సమాజ అభివృద్ధికి కృషి చేస్తా..



వైరా: మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

వైరా/సత్తుపల్లి: కమ్మజన సేవా జమితి సమాజ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామ శివారులో, సత్తుపల్లిలోని అర్బన్‌పార్క్‌లో ఆదివారం నిర్వహించిన కమ్మజనుల వన సమారాధన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఖమ్మం జిల్లా సేవా రంగాల్లో ముందుండి వ్యవసాయ రంగానికి కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్‌తో యాతాలకుంట సీతారామప్రాజెక్టు టన్నెల్ ద్వారా సత్తుపల్లికి ముందుగా గోదావరి జలాలను అందించటమే తన రాజకీయ జీవిత లక్ష్యమన్నారు. త్వరలో కల్లూరుగూడెంలో ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ రుణపడి ఉంటా..

మధిర: రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి తనకు అండగా ఉన్న వారందరికీ రుణపడి ఉంటానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆత్కూరు సమీపంలో ఉన్న మామిడి తోటలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న అంకె వేలాద్రిని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ప్రముఖ వైద్యుడే, మంత్రి ముఖ్య అనుచరుడు డాక్టర్ కోట రాంబాబు నివాసంలో జరిగిన తేనీటి విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్‌రెడ్డి, తుంబూరు దయాకర్ రెడ్డి, ఝాన్సీరెడ్డి, దేవిశెట్టి రంగారావు, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, పిడమర్తి రవి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటి దీపోత్సవం..



శివలింగానికి అభిషేకం చేస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: ఓం నమఃశివాయ.. హరహర మహాదేవ శంభోశంకర.. అంటూ భక్తుల శివనామ స్మరణలతో సత్తుపల్లి మార్మోగింది. పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి శ్రీసద్గురుసాయి తత్వజ్ఞాన మందిర్ ఆధ్వర్యాన నిర్వహించిన కోటి దీపోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎ.మాధవి, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ మహోత్సవం



అయ్యప్పస్వామికి అభిషేకం చేస్తున్న గురుస్వాములు

తల్లాడ: తల్లాడలో శనివారం అర్ధరాత్రి వరకు అయ్యప్ప పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. బొడ్డు మల్లయ్య గురు స్వామి 18వ పడి సందర్భంగా స్థానిక కృష్ణ మందిరం వద్ద పడి పూజ మహోత్సవం నిర్వహించారు. అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృతాలు, నవరసాలతో అభిషేకం చేశారు. శబరిమలై తరహాలో ఏర్పాటు చేసిన పద్దెనిమిది మెట్ల జ్యోతులను కర్పూరంతో వెలిగించారు. ఈ సందర్భంగా ఇల్లెందుకు చెందిన గురుస్వామి శర్మ అయ్యప్ప భక్తికట్టించారు. మల్లయ్య గురు స్వామిని పలువురు మాలధారులు, స్వాములు ఘనంగా సన్మానించారు, అర్చకులు మణికంఠ శర్మ, ఇల్లెందు శర్మను సన్మానించారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి



శబరిమలైకి వెళ్తున్న అయ్యప్ప దీక్షాపరులు

మధిర: మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. 41 రోజులు భక్తిశ్రద్ధలతో దీక్ష చేపట్టిన మాలదారులు శబరిమలైలోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి తరలి వెళ్లేందుకు గురుస్వామి చెరుపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీక్షాపరులు ఇరుముడి కట్టుకొని స్వామి దర్శనానికి ఆలయం వద్ద నుంచి మేళ తాళాలతో, ఊరేగింపుతో మధిర రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు.